మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## ఉత్సాహంగా దేహదారుఢ్య పరీక్షలు..


ఈవెంట్స్‌కు పాల్గొన్న అభ్యర్థులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షలకు ఉత్సాహంగా ముగిశాయి. పరీక్షకు 1218 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 1092 మంది హాజరయ్యారు. 414 మంది మాత్రమే ఈవెంట్స్ పూర్తి చేసి తర్వాతి పరీక్షలకు అర్హత సాధించారు. పరీక్షల తీరును ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ యోగేష్ గౌతమ్ ఐపిఎస్, ఎస్పీ నరసింహ పర్యవేక్షించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ వద్ద తగిన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో అభ్యర్థులు నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.


ఈవెంట్స్‌కు పాల్గొన్న అభ్యర్థులు

## వనపర్తి మున్సిపాలిటీ అవినీతి అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు..


**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్‌యాదవ్‌జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.విచారణ చేసి నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత కొన్నేళ్లుగా వనపర్తి పట్టణంలో గ్రామ కంఠం ప్రభుత్వ భూములు మాయమై పోతున్నాయని వాటిని రక్షించాలని కోరారు. అలాగే లే అవుట్లలో ఇచ్చిన పార్కును అమ్మేసుకుంటున్న ప్రజా ప్రతినిధులను శిక్షించాలని కోరారు. కేడీఆర్ పార్కులో ఒక ఏజెన్సీ కోసం 30చెట్లు నరకివేసి, నివాస స్థలాలలో అనరకమంగా పెట్టిన ఏజెన్సీ డబ్బు వసూలు చేసి, పార్కులు కుదించి చేస్తున్న అక్రమాన్ని అరికట్టాలని అన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, మూగజీవాలను పట్టుకోవడానికి తీర్మానం చేసి, వాటిని చంపడం నేరమని, వాటిపై కూడా కమీషన్ తింటున్న వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చే బత్యాలు కూడా 3ఏళ్ల నుండి ఇవ్వడం లేదని వారికి సబ్బులు, నూనె, ఇతర వస్తువులు కూడా ఇవ్వకుండా వారి డబ్బులు ఎక్కడ పెడుతున్నారని ప్రశ్నించారు. వనపర్తిలో రోడ్డు వెడల్పు అవసరమని అందరు దానికి సహకరిస్తే కొందరు మాత్రం ప్రజలను వేధిస్తూ అక్కడక్కడ మిగిలిన స్థలాలను అమ్ముకుంటూ ఇష్టం వచ్చినట్టు చోట డబ్బులు వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో అచలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, రమేష్ కోరారు.


కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న అఖిలపక్ష నాయకులు

## రాజీనామాలు, ఎన్నికలతో రాష్ట్రం రాలేదు...

### -మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టీఆర్ఎస్ పాత్ర ఏమి లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ పొత్తులతో ఎన్నికల్లో నిలబడటం, రాజీనామాలు చేయడం తప్ప రాష్ట్ర సాధనకు ఉద్యమాల్లో ముఖ్యపాత్ర పోషించలేదని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లు ఆమోదించిన దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకురాలు సోనియాగాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, కేంద్రమంత్రిగా ఉన్న జైపాల్‌రెడ్డి ఒత్తిడి వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని పార్లమెంట్‌లో చర్చించి ఆమోదించారని, చర్చల సందర్భంలో బీజేపీ నేతలు సుష్మాస్వరాజ్, అరుణ్ జెట్లీల సహకారంతో రాష్ట్ర సాకరమైందని వివరించారు. 1969 ఉద్యమంలో తాను జైలు జీవితం గడపడంతో పాటు ఎందరో సహచరులను కోల్పోవడం జరిగిందని వివరించారు. మిగులు బడ్జెట్‌లో రాష్ట్రాన్ని సాధించుకుంటే కేసీఆర్ దుర్మార్గపు పాలనలో ఐదు లక్షల కోట్ల అప్పులు చేశారని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కుటుంబ పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప అమరవీరుల ఆశయాలను సాధించడం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమరవీరుల త్యాగాలను గుర్తించుకొని సామాజిక తెలంగాణ సాధనగా పాలన అందిస్తామన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రోహిణి గోవర్ధన్‌రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు మల్లయ్య, లక్ష్మయ్య, మున్సిపాలిటి అధ్యక్షులు పాండుతో పాటు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి

### ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి

## సమస్య పరిష్కారానికి కృషి చేయాలి:ఎస్పి

**గద్వాల టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** బాధితుల ఫిర్యాదు అనంతరం పోలీసు అధికారులు తీసుకుంటున్న చర్యలు, కేసు విచారణలో వాస్తవాలను, ఫిర్యాదుదారులకు వివరించడంతో పాటు వారికి సత్వర న్యాయం అందించేందుకు పోలీసు అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ సృజన పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదులపై బాధితుల అనుమానాలను నివృత్తి చేస్తూ పారదర్శకతను పెంపొందించాలని సూచించారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించి త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సమస్య గల కారణాలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు, కుటుంబ వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలపై వచ్చిన ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం అందిన ఫిర్యాదులలో ప్లాట్ ఆక్రమణకు సంబంధించి 01, తమ ఇంటికి ఉన్న వాటర్ కనెక్షన్ తొలగించారని 01, ఆన్‌లైన్ అగర్‌బత్తి తయారీ మిషన్ తీసుకోవడంలో జరిగిన మోసంకు సంబంధించిన 01 ఫిర్యాదు,భర్త వేధింపులకు సంబంధించి 01, దేవాలయ భూమి కాగితాలు బ్యాంకులో పెట్టి లోన్‌లు పొందారని 01, ఇతర అంశాలకు సంబంధించిన మూడు ఫిర్యాదులు అందాయి.


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ సృజన

## రాయిచూర్‌కు దారి మళ్లింపు..!

- పేట, రాయిచూర్ సరిహద్దు వద్ద మరమ్మతులు
- కృష్ణానదిపై బ్రిడ్జికి మరమ్మతులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కర్ణాటకలోని రాయిచూర్ జిల్లాల సరిహద్దులో కృష్ణా నదిపై ఉన్న బ్రిడ్జికి మరమ్మతులు చేస్తున్న కారణంగా అటుగా వెళ్లేందుకు వీలు కానందునా రాయిచూర్ వెళ్లే వాహనదారలకు దారి మళ్లించనున్నట్లు జోన్-6 జోగుళాంబ గద్వాల ఐపీఎస్ ఎల్ ఎస్ చౌహాన్ వెల్లడించారు. ఈనెల 22 నుంచి 25వరకు నాలుగు రోజులుపాటు మరమ్మతు చేపట్టనున్న నేపథ్యంలో వాహనదారులు గమనించి సహకరించాలని కోరారు.

1. హైదరాబద్ నుంచి రాయిచూర్ వెళ్లే వాహనదారులు జడ్చర్ల, భూత్పూర్, పెబ్బేరు, ఎర్రవల్లి చౌరస్తా నుంచి కుడివైపు తిరిగి గద్వాల, కేటీ దొడ్డి మీదుగా రాయిచూర్ వెళ్లాలి.
2. వికారాబాద్, కొడంగల్,తాండూర్,కోస్గి,మహ్మదాబాద్,హన్వాడ, మహబూబ్‌నగర్ చుట్టు పక్కల గ్రామాల వారు మహబూబ్‌నగర్ టౌన్ నుంచి భూత్పూర్, ఎర్రవల్లి చౌరస్తానుంచి కుడివైపు మళ్లీ గద్వాల మీదుగా, కేటీదొడ్డి మీదుగా రాయిచూర్ వెళ్లాలి.
3. దేవరకద్ర నుంచి రాయిచూర్ వెళ్లేవారు మరికల్ సబ్ స్టేషన్ వద్ద ఎడమవైపు తిరిగి చిత్తనూరు, రాంపూర్ గేట్, ఉంద్యాల, అమరచింత,నందిమల్ల, జూరాల డ్యాం,ధరూర్,కేటీదొడ్డి నుంచి రాయిచూర్‌కు వెళ్లాలి.
4. కల్వకుర్తి నుంచి రాయిచూర్‌కు వైపు వెళ్లే వాహనదారులు, జడ్చర్ల, భూత్పూర్, కొత్తకోట, ఎర్రవల్లి చౌరస్తా నుంచి గద్వాల , కేటీదొడ్డి నుంచి రాయిచూర్‌కు వెళ్లాలి.
5. నాగర్‌కర్నూల్ నుంచి రాయిచూర్ వైపు వెళ్లే వాహనదారులు బిజినేపల్లి భూత్పూర్,కొత్తకోట, పెబ్బేర్, గద్వాల నుంచి రాయిచూర్ వెళ్లాలి.

## మన్యంకొండపై ..
# సామూహిక వివాహాలు..

- మే7న ఉచితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు
- ఏప్రిల్ 15వరకు దరఖాస్తులు
- మన్యంకొడకు రాష్ట్రంలోనే తొలిరోప్ వే
- పేదల కాళ్లు కడిగి కల్యాణం జరిపిస్తాం
- పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** శ్రీ లక్ష్మీవేంకటేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్, శాంతానారాయణ గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మే7 సామూహిక వివాహాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు ప ర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ - భూత్పూర్ రోడ్డులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవా రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి వివరాలు వెల్ల డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు ఆడబిడ్డ పెండ్లికి వస్తే భారంగా భావించే వారని, ప్రస్తుతం కల్యాణలక్ష్మి భరోసాతో ధైర్యంగా పెండ్లిళ్ల జరిపిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చాక ఆడబిడ్డ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టి ఇంటికి చేరే దాకా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నదని, బాలామృతం, కేసీఆర్ కిట్ లాంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అన్నికులాలు,మతాలకు సమానంగా అవకాశం కల్పిస్తూ పేద ఆడబిడ్డలకు పెండ్లిళ్ల చేసేందుకు ట్రస్ట్‌సభ్యులు ముందుకు వచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గానికి చెందిన 18ఏండ్లు ఆడబిడ్డలను అర్హులుగా గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 15వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో అయితే సర్పంచులకు దరఖాస్తు ఫారాలు సమర్పించాలని,వీలున్న వారు క్యాంప్ కార్యాలయంలోనూ దరఖాస్తులు అందజేయాయ వచ్చిని సూచించారు.100మందికి ఒకేసారి పెండ్లిళ్ల జరిపించేలా,అత్యంత అంగరంగ వైభవంగా,సకల వసతులతో పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండపై ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మన్యకొండను ఇప్పటికే అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నామని భవిష్యత్‌లో పర్యాటక, టూరిజం కేంద్రంగా మారుస్తామన్నారు.. కొండ వరకు డబుల్ లేన్ల రహదారి అభివృద్ధి చేశామని, కొండపై 18 ప్రత్యేక గదులను అందుబాటులోకి తెచ్చామని, త్వరలో మరో 20 ఏసీ గదులను నిర్మిస్తామన్నారు. రూ.15కోట్లతో కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేసి అందరు కల్యాణం జరిపించేందుకు వీలుగా తయారు చేస్తామన్నారు.

**రాష్ట్రంలోనే తొలి రోప్ వేకు టెండర్ల ప్రక్రియ...**

ప్రారంభంకానున్నదని, వచ్చే పనులు ప్రారంభిస్తామన్నారు. రూ. 25కోట్లతో అన్నదాన సత్రం, రూ.5కోట్లతో ప్రసాద కౌంటర్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిత్యం స్వామిని కృష్ణా జలాలతో అభిషేకం చేసేలా మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కొండపై ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో హైదరాబాద్ వెళ్లకుండా మహబూబ్‌నగర్ ప్రజలు రావాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. మన్యకొండకు సహజంగానే ఎంతో ప్రాశస్త్యం, సహజ వనరులు ఉన్నాయని, ఒక దివ్య క్షేత్రంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా పేదలున్నా, తాను కాళ్లు కడిగి ఓ పెద్దన్నలా కల్యాణం జరిపిస్తానని తెలిపారు. మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ గంజి వెంకన్న, గణేశ్, కిషోర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లోకి వలసల జోరు..!

### వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 50మంది పార్టీ చేరికలు

**శ్రీరంగాపురం,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. కాంగ్రెస్ ఇతర పార్టీలకు చెందిన దాదాపు 50మంది ని మంత్రి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగు సత్యనారయణ, పరుశురాం యాదవ్, ఎండి సిరాజుద్దీన్, బీజేపి నాయకులు ఫోటో స్టూడియో ఖాజ, అనిల్ సాగర్, వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉపసర్పంచ్ చీర్ల శివ సాగర్, బీఆర్ఎస్ యువనాయకులు నరేష్ నాయుడు, టౌన్ యూత్ అధ్యక్షులు వెంకటేష్ సాగర్ ఆధ్వర్యంలో అలాగే మండల పరిధిలోని నాగరాల గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీలు 40 మంది ఆ గ్రామ సర్పంచ్ నిర్మల రాధాకృష్ణ ఆధ్వర్యంలో మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఉద్యమ పార్టీగా అధికార పార్టీగా ఎంతో అభివృద్ధి సాగిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నేతలు, ప్రజా ప్రతినిధులు టీఆర్ఎస్ పార్టీ వైపు పరుగులు పెడుతున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అటు రైతులను, దేశంలోని నిరుద్యోగులను మోసం చేస్తోందని అన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలను అమ్ముకుంటూ, మత కలహాలు సృష్టిస్తూ దేశాన్ని అభివృద్ధికి దూరం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కేసీఆర్ సారధ్యంలోనే సాధ్యమని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ పథకాలు, సంక్షేమం చూసి తట్టుకోలేక అధికార పార్టీపై అసత్య ఆరోపణలు చేసూనత పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.


ఇతర పార్టీల నుండి వచ్చిన వారిని
బీఆర్ఎస్ లోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని, మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని వివరించారు. కలిసికట్టుగా పార్టీ కోసం కృషి చేసి గ్రామాభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని, భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి దిశగా గత ప్రభుత్వాలతో పోలిస్తే గ్రామాల రూపురేఖలు ఇప్పటికే చాలా మారాయని, గ్రామ స్థాయిలో ఉండే ప్రజలు అందరు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పనులను గుర్తిస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు సీఎం కేసీఆర్ సారధ్యంలో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని నేడు వనపర్తి నియోజకవర్గ రూపురేఖలు మార్చి అభివృద్ధి దిశలో పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో గులాబీ కండువా కప్పుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి..

### జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు నిర్వహించారు. మొత్తం జిల్లాలో 4 ఫిర్యాదులను బాధితుల నుండి స్వీకరంచి వాటిని చట్టప్రకారం పరిశీలించాల్సిందిగా సిఐ,ఎస్సైలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకువచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాల నిర్మూలన గురించి బ్లూకోర్ట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ చేస్తూ నేరాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో పోలీసు వారి డయల్ 100 లేదా 1930 కి కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## ఆల ఆత్మీయ సమ్మేళనం..!

- భూత్పూర్ మండలం మొల్గర వద్ద ఏర్పాటు
- 6వేల మందికి పైగా హాజరు
- అలరించిన సాయిచంద్ ఆటపాట


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం మొల్గర వద్ద ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం విజయవంతమైంది. భూత్పూర్ మండలం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు వారి కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. స్వరాష్ట్రంలో వారు పొందిన లబ్ధిని పథకాలను వారి మాటల్లోనే విన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ ఆటపాట అందరినీ అలరించాయి. తన పాటలతో అందరినీ ఉత్సాహ పరిచారు. సహపంక్తి భోజనం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ఆల దంపతులు కార్యకర్తల కుటుంబ సభ్యులకు వడ్డించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను 2004నుంచి రాజకీయంలోకి వచ్చిప్పటి నుంచి భూత్పూర్ మండల ఎంతో అండగా నిలబడిందన్నారు. తాను జెడ్పీటీసీగా 2006లో పోటీచేయగా ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా మెజార్టీ లభించిందంటే కారణం భూత్పూర్ మండలమే అని గుర్తుచేశారు. 2018 ఎన్నికల్లో తనకు 30వేల మెజార్టీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్ఎస్ హయాంలో 11వేల మంది ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి ఇవ్వడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. 47వేల మందికి పెన్షన్ ఇచ్చామని, రాష్ట్రంలోనే అత్యధికంగా 21 చెక్ డ్యాంలు నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డితో పాటు మండలంలో 6వేల మంది కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.









## నేడు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సభ్యులకు సన్మానం

**- హాజరుకానున్న ఎమ్మెల్యే ఆల**

**దేవరకద్ర,ఫిభ్రవరి 20 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యుల సన్మానకార్యక్రమాన్ని దేవరక ద్రలో మంగళవారం నిర్వహించనున్నారు. స్థానిక శ్రీనివాసగార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 11లకు జరుగు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌చైర్మెన్ ఉమ్మిగారి వెంకటేశ్,వైస్‌చైర్మెన్ దశరథరెడ్డిలతో పాటు పాలకమండలి సభ్యులను ఎమ్మెల్యే సన్మానిస్తారు. కావున ఈ కార్యక్రమానికి దేవరకద్ర,చిన్నచింతకుంట,కౌకుంట్ల మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.అనుబంద సంఘాల నాయకులు అధికసంఖ్యలో హాజరుకావాలని బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్ కోరారు.

## ఇప్పటూరులో ఘనంగా రథోత్సవం

**నవాబ్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** నవాబ్‌పేట మండలం ఇప్పటూరు గ్రామంలోని శివాంజనేయ దేవస్థానం ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఇప్పటూరు గ్రామానికి చెందిన శివరాజు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఆర్కెస్ట్రా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అబ్దుల్లా గౌసియాబేగం, ఉపసర్పంచ్ రవికిరణ్, ఎంపిటిసి నవనీత్‌రావు, దేవస్థాన కమిటి చైర్మన్ కొత్త ప్రకాష్, గ్రామ పెద్దలు మధుసూదన్‌రెడ్డి, వీరనారాయణ, భూపాల్‌రెడ్డి,



నర్సింగరావు, సూర్యప్రకాష్‌రావు, సురేందర్, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మప్ప స్వామి గోవింద గోవిందా...

**మల్దకల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర (తిమ్మప్ప) స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యాచంద్రారెడ్డి భక్తులకు అందుబాటులో ఉండి దేవాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సేవలు అందించారు. ఈ సందర్భంగా భక్తులకు కాకతీయ టెక్నోస్కూల్ గద్వాల వారిచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా అర్చకులు, దేవాలయ



నిర్వాహకులు పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం ప్రారంభించారు.

**అలరించిన హరికథ శ్రవణం...** అమావాస్య సందర్భంగా ద్రౌపది స్వయంవరం హరికథను ప్రముఖ హరికథ భాగవతార్ ఎంఎంవి రమణమూర్తి ఆలపించగా హార్మోనియం సంకాపురం తిమ్మప్ప, తబలా పురుషోత్తం సహకారం అందించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌రావు, రాముడు, అశోక్, తేజ, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపల్లిలో రైతు దంపతుల దాతృత్వం..

**ప్రభుత్వ పాఠశాలకు 3 సీలింగ్ ఫ్యాన్లు అందజేత**

**దేవరకద్ర,ఫిభ్రవరి 20 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో మంగళవారం ఓ రైతు దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకొన్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 3 సీలింగ్ ఫ్యాన్లు అందజేసి అందరికి ఆదర్శంగా నిలిచారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామానికి చెందిన రైతు దంపతులైన బంగారు శిరీష,జగదీష్‌లు విధ్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు 3 సీలింగ్ ఫ్యాన్లను అందజేయాలని నిర్ణయించారు. అందులో భాగం



గానే ఒక్కొక్కటి రూ.5వేల విలువైన 3 సీలింగ్ ఫ్యాన్లను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో అట్టి 3 సీలింగ్ ఫ్యాన్లను తమ కుటుంబ సభ్యులతో కలసి ఉపాధ్యాయులకు అందజేశారు. పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లను అందజేసిన శిరీష,జగదీష్ దంపతులను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. వారికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్,కల్పన,బాసిద్,వెంకట్రాములు,రమేశ్‌లతో పాటు ఆయా తరగతుల విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నరసింహ వర్ధంతి సభను జయప్రదం చేయండి..

**వీపనగండ్ల,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సంర్భంగా సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 21న కామ్రేడ్ నరసింహ 32వ వర్ధంతి మండల కేంద్రంలో సాయంత్రం 4గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిథులు సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, జిల్లా, మండల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కాబట్టి ఈ యొక్క సభను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మురళి, ఆది, మండల నాయకులు సీహెచ్ వెంకటయ్య, ఈశ్వర్, సీపీఎం వార్డు మెంబర్ ఆశన్న, వెంకటేశ్వర్లు గౌడ్, లక్ష్మణ్, రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘన లింగేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఘన లింగేశ్వర భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా ఆలయంలో భక్తులు అభిషేకాలు, అర్చనలతో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య స్వామి వారికి అలంకరణలు చేశారు. భక్తులు భక్తి తన్మయత్వంతో వీరబద్ర స్వామిని సేవించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరభద్ర స్వామి ఆలయ ఆవరణలో అమా



వాస్య సందర్భంగా సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తిశ్రద్ధలతో భక్తులు పాల్గొన్నారు. ఘన లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి అమావాస్యకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారని అన్నదాన కర్త గోపి తెలిపారు. భక్తులు ఆకలి తీర్చేందుకు ప్రతి అమావాస్యకు స్వామి వారికి నైవేద్యం సమర్పించి దాతల సహకారంతో భక్తులకు మహాన్నదాన కార్యనరకమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గుంటిపంచముఖి ఆంజనేయ స్వామి...

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ గుంటి పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా ఉదయం 6గంటలకు మూలవిరాట్ కు అభిషేకాలు 9గంటలకు గణపతి పూజ, సుబ్రహ్మేశ్వర పూజ, నవగ్రహ పూజ 11గంటలకు మహా అభిషేకం, అర్చన నైవేద్యం, మహా మంగళహారతి మంత్ర పుష్పం తీర్థ ప్రసాదాలు వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన అన్నదానం చేసినవారు సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ శ్రీనివాసులు



గౌడ్, కౌన్సిలర్ బ్రహ్మం, పూజారి నవీన్ శర్మ, చిట్యాల నరేందర్ గురుస్వామి, శివ శంకర్ రెడ్డి, పి.శివకుమార్, కృష్ణయ్య, శ్రీనివాసులు గౌడ్, ఎం.శ్రీనివాసులు, శేఖర్ నాయుడు, జి.రమేష్, బి.మహేష్, వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెంకటాయపల్లిలో ఘనంగా మైలారం మల్లయ్య ఉత్సవం

**- భక్తిపారవశ్యంతో గ్రామస్థుల పులకింత - స్వామివారికి యాపీపీ పూజలు**



వెంకటాయపల్లిలో గొలుసులాగుతున్న భక్తుడు



పూజలు నిర్వహిస్తున్న ఎంపిపి దంపతులు



ఎంపిపి దంపతులను సన్మానిస్తున్న గ్రామస్థులు

**దేవరకద్ర,ఫిభ్రవరి 20 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో సోమవారం మైలారం మల్లయ్యస్వామి ఉత్సవాన్ని గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామస్థులు మైలారం మల్లయ్యస్వామి ఉత్సవాన్ని మహాశివరాత్రి అమావాస్య సందర్భంగా గ్రామస్థులు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆయవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ మైలారం మల్లయ్యస్వామి ఉత్సవాన్ని గ్రామస్థులు సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మైలారం మల్లయ్యస్వామి గుడి వద్ద ఇనుప గొలుసులాగే కార్యక్రమాన్ని భక్తుల హరినామశ్చరణల మద్య భక్తిశ్రద్దలతో నిర్వహించారు. భక్తులు స్వామినామాన్ని స్మరిస్తుండగా ఈ పవిత్ర ఘట్టాని క్షణాల్లో నిర్వహించారు. స్వామి ఉత్సవాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రధాన ఘట్టం. అనంతరం బక్తులు పసుపు(బండారు) చల్లుకొని ఉత్సవాన్ని ముగించారు. ఉత్సవం సందర్భంగా స్వామివారి గుడిని సర్వాంగసుందరంగా అలంకరించారు. ఈ ఉత్సవంతో వెంకటాయపల్లి భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. ఒక్కసారి గ్రామంలో పవిత్ర వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సక్కరి అంజనేయులు, యంపీటీసీ పార్వతమ్మ,మాజీ యంపీపీ భారతమ్మ,మాజీ సర్పంచ్ రంగయ్యగౌడ్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావలి బాలసాయన్న,నాయకులు అంజనేయులు,పెంటయ్య,బంద్రవల్లి హనుమంతు,ఇప్పలపల్లి యాదయ్య,శివ.మహేశ్‌లతో గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపిపి దంపతుల పూజలు..**

దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో సోమవారం మైలారం మల్లయ్యస్వామి వారిని సోమవారం దేవరకద్ర యంపిపి కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన సందర్భంగా యంపీపీ దంపతులను సర్పంచ్ సక్కరి అంజనేయులు అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యంపీటీసీ పార్వతమ్మ,మాజీ సర్పంచ్ రంగయ్యగౌడ్,బీఆర్ఎస్ పార్టీ గ్రామా అధ్యక్షుడు కావలి బాలసాయన్న తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న నష్ట పరిహారం నిధులను విడుదల చేయాలి..

**పెద్దమందడి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేలాది నష్టపరిహారాలను, నిధులను విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ కోరారు. సోమవారం పెద్దమందడి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్ ను నిర్మాణ కార్మికులకు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాద మరణం కు ప్రస్తుతం ఇస్తున్న రూ.6లక్షలకు గాను రూ.10లక్షలకు పెంచాలని సహజ మరణం కు ఇస్తున్న రూ.1లక్ష ను రూ.5లక్షలకు పెంచి దహనసంస్కారాల ఖర్చు, ప్రసూతి వివాహ కానుకలను రూ.30వేల నుండి రూ.1లక్ష కు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వెల్ఫేర్ బోర్డు



సమావేశంలో మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మికులు

అడ్వైజర్ కమిటీని వెంటనే కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని ఖాళీగా ఉన్న ఏసీఎల్‌డీసీఎల్ జూనియర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ స్కాలర్‌షిప్ లు వసతి అడ్డాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. 2009 నుండి నమోదు చేసుకున్న కార్మికుల కార్డులు యుద్ధ ప్రాతిపదిక రెన్యువల్ చేయాలని కోరారు. 1979 వలస కార్మికుల చట్టాన్ని 1996 నిర్మాణ కార్మికుల కేంనరద చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. వరుస కార్మికుల పేర్లు నమోదు గుర్తింపు కార్డులు రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మూడు నిర్మాణ కార్మిక సంఘంగౌరవ అధ్యక్షులు రమేష్, మౌలిక నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కృష్ణయ్య కార్యదర్శి కొత్త రామకృష్ణ, కోశాధికారి బోయ కురుమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**కుల ధృవీకరణ సర్టిఫికేట్లు తీసుకోవడానికి**

## ప్రయత్నించిన వారిపై తక్షణమై చర్యలు తీసుకోవాలి..

**ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్..**

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కొత్తకోట మండల కేంద్రానికి చెందిన వ్యక్తి బీసీ వ్యక్తి ఎస్సీ సర్టిఫికేట్ పొందాలని ఆశించిన వ్యక్తిపై దీనికి సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కమిటీ పక్షాన జిల్లా కన్వీనర్ రాజానగరం రాజేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు నెలలు కావస్తున్న ఈ యొక్క నిందితులను అరెస్టు చేయడంలో సంబందిత అధికారులు, పోలీసుశాఖ పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ఈ సమస్య పై పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందిచిన కిందస్థాయి అధికారులకు సూచించిన క్షేత్రస్థాయిలో వారు చర్యలు తీసుకోకపోవడం అనేక రకాల అనుమానాలకు తివిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిబంధ



మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు

నలకు విరుద్ధంగా ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేసిన నిందితులను వెనకేసుకొస్తున్నట్లుగా మేము భావిస్తున్నామని అన్నారు. ఇలాంటి ఘటనలు జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ జరుగుతున్నట్లు సమాచారం ఉన్నప్పటికి ఈ ప్రయత్నంగా జరిగిన ఘటనలో ఉన్న నిందితులను ఇప్పటికీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల అండదండలతోనే ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆయన ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా రెవెన్యూశాఖ, పోలీస్ శాఖ ఈ కేసును చట్ట పరిధిలోకి తీసుకొచ్చి నిందితులపై చర్యలు తీసుకోని మరోచోట ఇలాంటి అవకాశాలకు ప్రయత్నాలకు అడ్డుకట్ట పడే విధంగా చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కమిటీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యనరకమంలో గంధం గట్టయ్య మాదిగ, సిరిగిరి మణ్యం మాదిగ, ముప్పూరి పురుషోత్తం మాదిగ, కొమ్మ చెన్న కేశవులు మాదిగ, అర్కాల రమేష్ మాదిగ,మొలకలపల్లి పరుశురాం మాదిగ,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాగు బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం తగదు..

**అమరచింత,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** అమరచింత మండలం కొంకనోనిపల్లి వాగు బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం తగదని స్పందించకుంటే ఆందోళన చేస్తామని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి కుతుబ్ హెచ్చరించారు. సోమవారం కొంకనోనిపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చిన్నచింతకుంట మండల కేంద్రానికి, గ్రామాలకు, పొలాలకు వెళ్లేందుకు బ్రిడ్జి లేక వాగులో ప్రజలు పడే ఇబ్బందులు గమనించి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బ్రిడ్జి మంజూరు చేయించి శంకుస్థాపన కూడా చేశారని, నెలరోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న పనులు మొదలు పెట్టలేదని విమర్శించారు. గతంలో అధికారుల దృష్టికి తెచ్చామని ఎంపీడీఓ జ్యోతి, ఏఈ ధర్మరాజు వాగు ప్రవాహం ఆగిన వెంటనే పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారని ఆగి రెండు



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతుబ్

నెలలు గడుస్తున్న చర్యలు లేవన్నారు. బ్రిడ్జి అంచనా వ్యయం రూ.10లక్షలకు పెంచినట్లు అధజకారులు చెబుతున్నారని, ఇప్పుడు మొదలు పెడితే గాని వేసవి ముగిసే లోగా పనులు పూర్తికావని, మళ్లీ వర్షాకాలం వస్తే పనులు ముందుకు సాగమన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు స్పందించాలని పనులు ప్రారంభానికి సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. వాగు బ్రిడ్జి నుంచి చింతకుంట వరకు మట్టిరోడ్డుతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని సీసీ రోడునడ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీను, మరియప్ప, మహేష్, అంజి, నరేష్, రైతులు పాల్గొన్నారు.

## కనాయపల్లిలో కొనసాగుతున్న మహాశివరాత్రి పర్వదిన వేడుకలు





కళ్యాణోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు

**కోయిల్‌కొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మండలంలోని కనాయపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ సహిత హరిహర క్షేత్ర దేవాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆలయ అర్చకులు శివస్వాములు, గురుస్వామి శివకుమార్ ఆధ్వనయంలో వారం రోజులపాటు మహాశివరాత్రి పర్వదిన వేడుకలు కొనసాగుతున్నాయి. సోమవారం శ్రీ ఆంజనేయ హరిహర క్షేత్ర దేవాలయంలో స్వామివారికి అన్నాభిషేకం, సహస్ర బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన మొదలగు పూజాధి కార్యక్రమాలు గావించి శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జునస్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవాన్ని రమణీయంగా జరిపించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో గ్రామ సర్పంచ్ సత్యమ్మ నాగయ్య దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామస్తులతో పాటు చుట్టు గ్రామాల ప్రజలు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సెల్ఫ్ విత్ రంగోలి విజేతలకు బహుమతుల ప్రధానం



**నవాబ్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** సంక్రాంతి పండగ రోజు జడ్చర్ల నియోజకవర్గం అక్కాచెల్లెళ్లందరికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సెల్ఫ్ విత్ రంగోలి కాంటెస్టులో గెలుపొందిన విజేతలకు సోమవారం నవాబ్‌పేట మండలంలోని ఇప్పటూర్ గ్రామంలో సుహాసిని, శిరీషలకు 1 గ్రాము గోల్డ్ కాయిన్‌లను అందజేశారు.

## వాలీబాల్ టోర్నమెంట్



**నవాబ్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్భంగా ఇప్పటూరుగ్రామంలో శివాంజనేయ దేవస్థానం ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటి చైర్మన్ ప్రకాష్, సర్పంచ్ అబ్దుల్లా గౌసియాబేగం, ఉపసర్పంచ్ రవికిరణ్, ఎంపిటిసి నవనీత్‌రావు, గ్రామ పెద్దలు భూపాలరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాలచంద్రుడు, వీరనారాయణ, మహేప్రా, రాఘవేందర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వింగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాడ్మింటన్ ప్రీమియర్ లీగ్..



**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. ఆరోగ్యం చురుకుగా ఉండాలంటే ప్రతి రోజు వ్యాయామం, వాటితో పాటు క్రీడలు ఆడడం వలన మనసుకి ఉల్లాసాన్ని కలిగిస్తాయని డా.మురళీధర్ పేర్కొన్నారు. సోమవారం వింగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి వనపర్తి బాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ నందు మొదటి విజేతగా డాక్టర్ రవి, శివశంకర్, 2వ విజేతగా డా.మురళీధర్ కుమారుడు డా.సిద్దార్థ, నరసింహ నాయక్ గెలవడం జరిగింది. ఈ టోర్నీకి డా.శ్రీనివాసులు, డా.ఎస్.కె.లాల్, అనీల్ కుమార్, శ్రీకర్ గౌడ్, డా.మురళీధర్ స్పాన్సర్ చేయడం జరిగింది.


## రక్త నిధులను వినియోగించుకోండి..

**రెడ్ క్రాస్ చైర్మెన్ ఖాజాకుతుబుద్దీన్**

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రంలో రక్తనిల్వలు 95% యూనిట్‌లు అందుబాటులో ఉన్నాయని రెడ్ క్రాస్ చైర్మెన్ ఖాజాకుతుబుద్దీన్ తెలిపారు. ఎ- పాజిటివ్ 14, ఎ- నెగిటివ్ 0, బీ-పాజిటివ్ 31, బి-నెగిటివ్ 3, ఓ-పాజిటివ్ 35, ఓ-నెగిటివ్ 1, ఎబి-పాజిటివ్ 9, ఎబి-నెగిటివ్ 2 చొప్పున రక్త యూనిట్‌లు అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొ న్నారు. ఆపదలో ఉన్న వారు రక్తనిల్వలను వినియోగించుకో వాలని సూచించారు.

## పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మెన్..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** అమావాస్య సందర్భంగా శ్రీశ్రీశ్రీ పంచాముఖి దేవస్థానం నరార్యచంద్ర స్కూల్ రోడ్డులో ఉన్న పంచముచ ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న



మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్ అభిషేకం, సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణలో ఆయన పాల్గొన్నారు. చైర్మెన్ వెంట వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, శశిభూషణ్, ఉంగ్లం తిరుమల్, నందిమల్ల భువనేశ్వరి, ఆవుల రమేష్, బంగాలి రఘు, మోహన్‌యాదవ్, నవీన్ కుమార్, ఆంజనేయులు ఉన్నారు.

## సమన్వయంతో పరిష్కరించాలి: కలెక్టర్


క్యూలైన్‌లో నిల్చున్న ఫిర్యాదుదారులు


ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నేరుగా ప్రజావాణి హాల్‌లో ఫిర్యాదుదారుని ద్వారా ఫిరానయదులు సంవినయంగా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారునికి ఇబ్బందులు కలగకుండా వారు ఇచ్చే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని తగు సూచనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, నాగేందర్ ప్రసాద్, ఎఓ నర్సింగ్‌రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో అంతరం లేకుండా చూసుకోవాలి: జిల్లా కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, హాజరైన అధికారులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అంతరం లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పథకాల అమలులో ఇతర శాఖల అధికారుల సమన్వయం, సహకారం అవసరముంటుందని, అలాంటి పరిస్థితుల్లో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పథకాలను అమలు చేయాలని, ఈ విషయంలో ఎలాంటి అంతరం ఉండకుండా చూసుకోవాలని కోరారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు, అదే విధంగా ఇతర ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించడమే కాకుండా ఈ ఆఫీస్ ద్వారా సమర్పించే ఫైళ్ల పరిష్కారంపై కూడా జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. దీంతో పాటు నివేదికల సమర్పణలో అలసత్వం వహించొద్దని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులందరిని ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసి వారికి సామాజిక భద్రతతో పాటు, వివిధ సంక్షేమ పథకాలను అందించడంలో జిల్లా అధికారులు పూర్తి సహకారం అందించాలని, దీనివల్ల కార్మికులకు మేలు కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఇందుకుగాను ఆయా శాఖల వారిగా పనిచేస్తున్న కార్మికుల వివరాలను జిల్లా కార్మిక శాఖ డిప్యూటి కమిషనర్‌కు అందజేయాలని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులను గుర్తించడంతో పాటు,వారందరూ ఈ శ్రమ్ కింద నమోదయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకుని డ్రైవ్‌లా నిర్వహించి 16 నుండి 59 సంవత్సరాలలోపు ఉన్న అసంఘటిత కార్మికులందరూ ఈ పథకం కింద చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ శ్రమ్ కింద నమోదు చేసుకునేందుకు ఎలాంటి ప్రవేశ రుసుము ఉండదని, అసంఘటిత కార్మిక రంగంలో ఉంటే సరిపోతుందని, అలాంటి వారు ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదైనట్లయితే,ఒకవేళ ప్రమాదవశాత్తు మరణించినట్లయితే 2లక్షల రూపాయల భీమా, అంగవైకల్య భీమా కూడా వస్తుందని తెలిపారు. జిల్లాలో ఈ పథకం కింద మొత్తం 2 లక్షల 87,993 మంది కార్మికులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు లక్ష 50 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని, తక్కిన వారిని రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు ఇంకా గుర్తించని వారిని కూడా గుర్తించి అందరు లబ్దిపొందే విధంగా చూడాలని ఆయన ఆదేశించారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల ఉపకార వేతనాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ సాధ్యమైనంత త్వరగా స్కాలర్‌షిప్లకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియను పూర్తి చేయాలని, ఆధార్ అవసరమైన చోట ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నచోటుకు వెళ్లి ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వెంటనే ఆధార్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో పనికి రాకుండా ఉన్న సామాగ్రిని తక్షణమేతొలగించాలని, అదేవిధంగా పనికిరాని ఫర్నీచర్‌ను కూడా తీసివేయాలని, ఉపయోగకరమైన వాటిని ఇతర కార్యాలయాలకు, లేదా హాస్టళ్లకు పంపించాలని అన్నారు. ఇదే సమయంలో డిఓఎం ప్రకారం అవసరం ఉన్న ఫైళ్లు మాత్రమే కార్యాలయాలలో ఉంచుకుని తక్కినవి డిస్పోస్ చేయాలని జిల్లాఅధికారులను కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా అధికారులు ఈ సమ్మిళిత సమావేశానికి హాజరయ్యారు.

## బాలకార్మికులు లేని సమాజమే లక్ష్యం


బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సిహెచ్ కురుమయ్య

**గద్వాలటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** రాజోలి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని రాజోలి నూతన ఎస్సై సిహెచ్ కురుమయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్సై, తన సిబ్బంది ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సిహెచ్ కురుమయ్య మాట్లాడుతూ రేపటి భావిభారత పౌరులుగా భావించే చిన్నారులను వివిధ పనులలో చేర్చి వెట్టిచాకిరి చేయించడం నేరం అని అందుకు కారకులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యంగా మండలంలో బాలలను బాల కార్మికులు గొర్రెల కాపరులుగా, గృహ నిర్మాణ పనులలో, వ్యవసాయ సీడ్ పత్తి పనులలో, కిరాణం, మెకానిక్ షాపులలో బాలలను కార్మికులుగా పెట్టుకుంటున్నారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న పిల్లల చేత పనులు చేయించిన వారిని గుర్తించి కారకులైన వారిపై జరిమానాలు విధించడంతో పాటు చట్టప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అలా చేయించిన వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని అన్నారు. మైనర్లపై లైంగిక వేధింపులకు గురి చేసే వారిపై పోక్సో యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నామని, యువత ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని అన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై వారికి అవగాహన కల్పిస్తామని అన్నారు. 5 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలతో ఏ యజమాని కూడా పనిలో పెట్టుకుంటే బాల కార్మిక చట్టం 3 ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బాలలతో నిర్బందంగా పని చేయించరాదని, చేయించినచో బాండెడ్ లేబర్ చట్టం 1976 ప్రకారం చర్యలు గైకొనబడతాయని హెచ్చరించారు. ఆడ,మగ తేడా లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని హెచ్చరించారు. సొంత పిల్లలతో కూడా తల్లిదండ్రులు కూలీ పనులు చేయించడం కూడా నేరమవుతుందన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు లక్ష్మణ్, శ్రీను పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**


వికలాంగుడి దగ్గరికి వెళ్లి సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్


ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా జూమ్ మీటింగ్ ద్వారా కొన్ని ఫిర్యాదులను మండల తహసిల్దార్, ఎంపీడీఓ లతో మాట్లాడుతూ సంబందిత ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా జిల్లా అధికారుల ద్వారా పరిష్కారం అయ్యే ఫిర్యాదులపై కూడా ఆయా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకోని ఫిర్యాదుదారు ఎదురుగానే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కాగా ఈ సోమవారం సుమారు 68 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ప్రతివారం ప్రజావాణి కి అందరు జిల్లా అధికారులు మాత్రమే హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలకు సంబందించినసమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వారంలోపు పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరు వేయాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో భూ సంబందిత సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, సంబందించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయనితెలిపారు.అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పులిగుట్టపై మైనింగ్ తవ్వకాల అనుమతులు రద్దు చేయాలి

- హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు చేసిన అమడబాకుల గ్రామస్తులు
- కల్పితమైన తప్పుడు నివేదికలు సృష్టించి అనుమతులిచ్చిన మైనింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- గ్రామస్తులను దుర్భాషలాడిన సీఐని సస్పెండ్ చేయాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్


మానవ హక్కుల కమీషన్ కు ఫిర్యాదు చేస్తున్న అమడబాకుల గ్రామస్తులు

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** పులిగుట్టపై మైనింగ్ తవ్వకాల అనుమతులు రద్దు చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర రెడ్డి రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారబ హైదరాబాద్ లోని హెచ్‌ఆర్‌సీ లో అమడబాకుల గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వనపర్తి జిల్లా కొత్తకోట మండలం, అమడబాకుల గ్రామంలోని పులిగుట్టపై గత 20ఏళ్ల కిందట మైనింగ్ తవ్వకాలకు ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, గ్రామస్తులంతా వ్యతిరేకించడంతో 20 సంవత్సరాల పాటు మైనింగ్ తవ్వకాలకు సంబందించిన పనులను నిలిపివేసి తాజాగా మళ్లీ తవ్వకాలు మొదలు పెట్టారని అన్నారు. ఏనుగుంట రిజర్వాయర్, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల, 33కెవి సబ్ స్టేషన్ కూడా ఈ గుట్టకు సమీపంలోనే నిర్మించారని పశు పక్ష్యాదులకు కూడా ఈ గుట్ట ఒక్కటే ఆధారం అని మైనింగ్ కోసం బ్లాస్టింగ్ చేస్తే ప్రాణ నష్టంతో పాటు పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బతింటుందని అన్నారు. హరితహారంలో భాగంగా ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి పులిగుట్ట పై మొక్కలు నాటిందని, గ్రామస్తులు శివాలయం కూడా నిర్మిస్తున్నారని తెలిపారు. ఇవన్నీ పరిగణంలోకి తీసుకోని మైనింగ్ లీజును రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించినా కూడా ప్రయోజనం లేకుండా పోయిందనిఆవేదన వ్యక్తం చేశారు.తవ్వకాలు జరుపుతున్న ప్రాంతాన్ని పరిశీలించడానికి వెళ్లిన గ్రామస్తులను కొత్తకోట సీఐ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నిబంధనలకు విరుద్ధంగా దాదాపు నాలుగు గంటల పాటు స్టేషన్‌లో ఉంచడమే కాక వారిని తీవ్ర అసభ్య పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కల్పితమైన తప్పుడు నివేదికలతో లీజు రెన్యువెల్ చేసిన మైనింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోని, దుర్భాషలాడిన సీఐ ని వెంటనే సస్పెండ్ చేసేలా డీజీపీకి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఆకుల రాములు యాదవ్, సురేంద్రచారి, ప్రకాష్‌శెట్టి, నగేష్, శంకర్,శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

**తహసీల్దార్‌లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**గద్వాల టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులు, తహసిల్దార్‌లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 67 ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై 60, ఆసరా పెన్షన్లు, ఇతర సమస్యలకు సంబంధించి 3దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గట్టు, ధరూర్, అయిజ, మల్దకల్, అలంపూర్ మండలాలకు సంబంధిం చిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులు పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఆర్డీఓ రాములు,ఏఓయాదగిరి, సూపరింటెండెంట్లు రాజు, మదన్ మోహన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

**● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవినాయక్**


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా కొన్ని ఫిర్యాదులను మండల తహసిల్దార్లు, ఎంపిడిఓలతో మాట్లాడుతూ సంబంధిత ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా అధికారుల ద్వారా పరిష్కారమయ్యే ఫిర్యాదులపై కూడా ఆయా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకుని ఫిర్యాదుదారు ఎదురుగానే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.కాగా ఈ సోమవారం సుమారు 50 మంది ఫిర్యాదుదారులువారి ఫిర్యాదులను సమర్పించారు. ఈ ఫిర్యాదులలో భూ సంబంధిత సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి కల్పనకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయి. స్థానిక సంస్థలు,రెవెన్యూఅదనపు కలెక్టర్‌కె.సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీఓఅనిల్‌కుమార్, డిఆర్‌డిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ జ్యోతి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రతి గడపకు హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్ర


హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా తాడూర్ మండలం గుంత కోడూర్ గ్రామంలో హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్రను మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన క్యాదర్శి నిరంజన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడు లేనటు వంటి, ఎప్పుడు చూడని కనీ, విని ఎరుగని విధంగా రాహుల్ గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడో పాదయాత్ర చరిత్రలో నిలిచి పోయుటటువంటి యాత్ర అని పేర్కొన్నారు. దేశంలో విభజించి పాలించే ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరితో ప్రేమ, స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి జీవించి దేశ ప్రజలందరు ఏకతాటిపైనడవాలని రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. భారత్ జోడో పాదయాత్ర యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేసేలా హత్ సే హత్ జోడో అభియాన్ అని ప్రతి వీధికి, ప్రతి ఇంటికి,ప్రతి గడపకు తెలియజేసేలా కార్యక్రమాన్ని ప్రారంభించాలని మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అంతకు ముందు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేస్తున్న నాగం జనార్ధన్‌రెడ్డి

## బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎంపిపి, జడ్పీటిసి



**మల్దకల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** జోగులాంబ జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం శ్రీశ్రీశ్రీ భీమేశ్వర స్వామి, మహాశివరాత్రి సందర్భంగా రెండవ రోజు కొనసాగుతున్న రైతు సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి హాజరై శ్రీశ్రీశ్రీ భీమేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలదండ వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రైతు సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలను వృషభరాజులను ప్రత్యేక పూజలు చేసి మల్దకల్ ఎంపిపి రాజారెడ్డి,జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. న్యూ కేటగిరి విభాగం మొదటి బహుమతి దాత మాజీ ఎంపిపి వై. సత్యారెడ్డి 4 వేలు, రెండవ బహుమతి దాత వై. శ్రీనివాస్‌రెడ్డి రూ. 35 వేలు, మూడవ దాత రామేశ్వర్‌రెడ్డి రూ. 30 వేలు,సురేష్‌రెడ్డి మేకల సొంపల్లి నాలుగో బహుమతి దాతరూ.25 వేలు,ఐదవ బహుమతి దాత బి. గోవిందు రూ. 20 వేలు, ఆరవ బహుమతి దాత రామకృష్ణ బ్రహ్మ కంప్యూటర్స్ గద్వాల రూ. 15 వేలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వ్యవసాయం అంటే దండగ అనేవారని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండగ చేస్తున్నారని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతులకు మేలు చేసే విధంగా అనేక పథకాలు అమలు చేసి రైతన్నలకు అండగా నిలిచారని అన్నారు. రైతన్నకు తెలంగాణ ప్రభుత్వం అండదండగా ఉంటుందని వారు తెలిపారు. రైతుల కోసం రైతుబంధు, రైతు భీమా ఉచిత కరెంటు రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా కరోనా కష్ట సమయంలో కూడా రైతులు పండించిన పంట ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసి వారి ఖాతాలోకి డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతు సంబరాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు పోటీల్లో గెలుపోటమిని సమానంగా స్వీకరించాలన్నారు.ఓటమి చెందామనినిరుత్సాహపకండని ఓటమి విజయానికి నాందిఅని ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వై. సత్యా రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మన్న, ఎంపిటిసి రూతమ్మ, ఉపసర్పంచ్ సరోజమ్మ, మాజీ ఉపసర్పంచ్ కేశమ్మ,టిఆర్ఎస్‌సీనియర్ నాయకులు వై.శ్రీనివాసులురెడ్డి,ఎం.రామేశ్వర్‌రెడ్డి,ఎం.సురేష్‌రెడ్డి,గౌడసంఘం అధ్యక్షుడు బాలాగౌడ్,గుడికాటి ఆశన్న, సిమలోంబాయి తిమ్మప్ప,సబ్ స్టేషన్ ఆపరేటర్లువెంకటన్న,దాసు, ఆనంద్,కొత్తగేరిఆశన్న,గోవిందు,చాపకండ్లకగ్రన్న,గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారులను తీసుకోవాలి

**శ్రీరంగాపురం,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాలు ఇస్తున్న పోషకాహారాలను తప్పని సరిగా తీసుకోవాలని పెబ్బేరు అంగన్వాడీ ప్రాజెక్టు అధికారి లక్ష్మమ్మ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని నాగరాల కేంద్రం రెండులో ఆమె ఆకస్మిక తని ఖీ చేశారు. అంగన్వాడీ పరిధిలోని బాలింతలు, చిన్నారులు కేంద్రంలో ఇస్తున్న ఫుడ్‌ను తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని అందులో ప్రోటీన్స్ అధికంగా ఉంటాయని ఆమె తెలిపారు. ఇంటి వద్ద కూడా ఆకుకూరలు, పండ్లు తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.గుడ్లు తప్ప నిసరిగాతినాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిర్మాల, గ్రామ కార్యదర్శి మనిగౌడ్, అంగన్వాడీటీచర్‌కళావతి, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 18 SENIOR CIVIL JUDGE :
C.C.C.: AT HYDERABAD
O.S.No. 560 OF 2015

Between:
UCO Bank ...Plaintiff
AND
B. Pavani and others ...Defendants

To,
1)Ms B.Pavani D/o B.Madhava Reddy, aged 30 years
2)Mr. B.Madhava Reddy, S/o Buchi Reddy, aged about 61 years
3)Mrs. T.Prameela W/o B.Madhava Reddy, aged about 51 years
All R/o A-1 Block, Plot No.9, Venkateswara Colony, Mahaboob Nagar-509001

TAKE notice that the plaintiff Bank has filed the above suit against all of you for recovery of Rs.4,53,053/-
YOU are hereby required to appear before the above Court on 09.03.2023 at 10.30 A.M. in person or through Advocate and to answer the suit claim by filing written statement. Otherwise the suit will be proceeded as per law.
(BY ORDER OF THE COURT)

Sd/- M. KESHAVA RAO,
Advocate
1-5-817/3, Road No.3B,
New Maruthi Nagar,
Kothapet, Hyderabad.
Mobile: 9246536476

# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

**పోలీసు ఉన్నతాధికారులు, కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనికుమార్**


నెలవారి సమీక్ష నిర్వహిస్తున్న డిజిపి, సమీక్షలో పాల్గొన్న ఎస్పీ సృజన

**గద్వాల టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి అంజనికుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం డిజిపి కార్యాలయం నుండి పోలీస్ ఉన్నతాధికారులు, పోలీస్ కమిషనర్లు, జల్లా ఎస్పీలతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను డిజిపి ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా ఎస్పీ సృజన వివరించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించడం కోసం తీసుకుంటున్న చర్యలను డిజిపి అభినందించారు.ఈ సందర్భంగా డిజిపి అంజనికుమార్ మాట్లాడుతూ ప్రజావసరాలకు అనుగుణంగా పోలీస్‌శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని సూచించారు.ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసిటివిల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్‌లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీస్‌శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి, కార్యాలయ ఏఓ సతీష్‌కుమార్, గద్వాల సిఐ చంద్రశేఖర్, శాంతినగర్, సిఐ శివశంకర్, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, సైబర్ సెల్, షీటీం, ఎస్సైలు జి. రజిత, డిసిఆర్బీ, ఐటి సిబ్బంది ఉన్నారు.